క్లుప్తంగా

సరస్వతి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

వేటపాలెం: దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రతి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత సాధించడానికి సరస్వతి విగ్రహం దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఐ పురుషోత్తం, విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావు, నాసిక శివప్రసాద్, రవిబాబు, సుంకర వెంకట లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ ప్రతినిధులు

మేదరమెట్ల: ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పాటిస్తే ఖర్చు తక్కువతో పాటు నాణ్యమైన పంటలు పండుతాయని ప్రకృతి వ్యసాయ శాఖ ప్రతినిధి శ్రీనివాసరావు అన్నారు. కొరిశపాడులో మహిళా రైతులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళా రైతులు తమకు అందుబాటులో ఉన్న కొద్దిపాటి స్థలంలో ఆకుకూరలు, దుంప కూరలు, కాయకూరలు సాగుచేసుకొని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్, శిరీష, అనిత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రికవరీలపై దృష్టి అవసరం



మాట్లాడుతున్న ఏజీఎం నాగబాబు

మేదరమెట్ల: స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను రికవరీ చేసేలా చర్యలు చేపట్టాలని ఏజీఎం నాగబాబు అన్నారు. మండల కేంద్రం కొరిశపాడులో వైఎస్సార్ క్రాంతి పథం వెలుగు కార్యాలయంలో గురువారం సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ జీవనోపాధిగా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటున్నారా లేదా అనే విషయాలను పరిశీలించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రుణాల బకాయిలను పూర్తి స్థాయిలో రికవరీ అయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ నాగశంకర్, లీగల్ కో ఆర్డినేటర్ విజయభాస్కర్, ఏపీఎం అనూరాధ, సీసీలు సాంబయ్య, చంద్ర, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో విద్యుత్ లైన్ల ఏర్పాటు



మాట్లాడుతున్న ఈఈ మస్తాన్‌రావు

అద్దంకి రూరల్: జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఫేజ్-2 విద్యుత్ లైన్లు వేగవంతంగా పూర్తి చెయ్యాలని విద్యుత్‌శాఖ ఈఈ ఎస్ మస్తాన్‌రావు అన్నారు. గురువారం స్థానిక విద్యుత్ భవన్‌లో వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈఈ మస్తాన్‌రావు మాట్లాడుతూ అద్దంకి మండలంలోని కలవకూరు, శంఖవరప్పాడు, శింగరకొండపాలెం తదితర గ్రామాల్లో 3వ ఫేజ్ లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ సత్యనారాయణ, గృహనిర్మాణ శాఖ అధికారి దాశరథి శర్మ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత

- ఉద్యమంలా జగనన్న ఆరోగ్య సురక్ష
- పాల్గొన్న శాప్‌నెట్ ఛైర్మన్ కృష్ణచైతన్య, నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్



ఐసీడీఎస్ స్టాళ్లను పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్



ఆరోగ్యరక్ష కార్డును అందిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

చీరాల టౌన్: రాష్ట్రంలోని ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతో పాటుగా ఆరోగ్య భరోసాను కల్పిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అందరం అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచించారు. మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలోని సచివాలయం-2 పరిధిలో ఉన్న ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో వైద్య బృందంతో 375 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడంతో పాటుగా అందరిని ఆరోగ్యమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా వైద్య శిబిరాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు, అవసరమైనవారిని శస్త్ర చికిత్సలకు పంపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఎంపీడీవో నేతాజీ, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, ఆర్‌బీకే ఛైర్మన్ కె.రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ సర్పంచ్ సత్యం, జి.సుబ్బారావు, బి.శివపార్వతి, జయరావు, కోటయ్య, కిరణ్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యం..

సంతమాగులూరు (అద్దంకి): ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం చేర్చాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్యులు అందరికి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఉన్నత వైద్యం అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వైద్యశాలలకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రజలకు ఇక ఆరోగ్యం గురించిన చింత అవసరం లేదన్నారు. ఏదైనా చికిత్స అవసరమైన వారికి గ్రామంలోనే పరీక్ష నిర్వహించి అవసరమైన వైద్యం ఉచితంగా అందేలా ప్రభుత్వం సదుపాయం కల్పించిందని చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతా రామారావు, జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, వలంటీర్లు, జేసీఎస్ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.



మక్కెనవారిపాలెంలో శిబిరానికి హాజరైన ప్రజలు

అద్దంకి: మండలంలోని శంఖవరప్పాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై రోగులకు మందులప పంపిణీ చేశారు. ప్రజలంతా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుజ్జుల జగన్ మోహన్‌రెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో 508 మందికి వివిధ రకాల పరీక్షలతో మందులు పంపిణీ చేశారు. వారిలో ఎనిమిది మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ వైద్యశాలలకు రిఫర్ చేశారు. క్యాంపులో భాగంగా ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్, మమత, వినీల్, రవిశంకర్ పాల్గొన్నారు.

వేటపాలెం: మండలంలోని దేశాయిపేట-3 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వెంకటేష్ పాల్గొని రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండ ల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, డి హనుమంతు, కే లక్ష్మరావు, ఖాదర్, పృథ్వీ చంద్రమోహన్, కర్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

నేడు కొడవలివారిపాలెంలో గడప గడపకు..

కారంచేడు: మండలంలోని కొడవలివారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని రంగప్పనాయుడు వారిపాలెం, కేశవరప్పాడు, స్వర్ణపాలెం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో పార్టీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ హాజరు అవుతారన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, మండల కన్వీనర్‌లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం



రక్తదానం చేస్తున్న దాత, క్లబ్ సభ్యులు

అద్దంకి రూరల్: రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణి గోకతోటి హిమబిందుకు ఏబీ పాజిటివ్ రక్తం కావాలని వైద్యులు సూచించటంతో గురువారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంకు చైర్మన్ చుండూరు మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో నగరికంటి ఆంజనేయులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య, పూర్వ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే కరణం

వేటపాలెం: నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. గురువారం మండల పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని ప్రతి పేద వాడికి ఇంటి స్థలంతో పాటు ఇళ్లు మంజూరు చేశామన్నారు. మండల పరిధిలో ఆరు జగనన్న కాలనీలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. కాలనీల్లో దాదాపు 70 శాతం ఇళ్లు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేశారని తెలిపారు. చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన లే అవుట్‌లో జగనన్న కాలనీలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం కోసం రూ. 1.75 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాక్ నిర్మాణానికి ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ భూమి పూజ చేసి పైలాన్ అవిష్కరించారు. దేశాయిపేట పంచాయతీ పరిధిలోగల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వర్క్‌షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఎంపీడీవో రూతమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌చంద్ర, ఏఈ రామ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, పులి సోమయ్య, బి కోటేశ్వరరావు, గడ్డం పోలీసు, ఆ బొంతయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, పిట్టు సుబ్బారావు, కట్టా గంగయ్య, దంతం హనుమతరావు పాల్గొన్నారు.



భూమి పూజ చేసి పైలాన్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కరణం, వెంకటేష్

ఘనంగా రాములోరికి సహస్ర కలశాభిషేకం



అభిషేకానికి సిద్ధం చేసిన పుణ్యజలాలతో కూడిన కలశాలు

యద్దనపూడి: ఆశ్వయుజమాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని యనమదల గ్రామంలో వేంచేసి ఉన్న సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో లోక క్షేమార్థం, గ్రామ సుభిక్షం కోసం సహస్ర కలశాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు స్థానిక వీరాంజనేయస్వామి దేవస్థానం నుంచి మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణలు, కోలాటాల నడుమ సహస్ర కలశాలతో హరేరామ నామ సంకీర్తన చేస్తూ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అర్చకులు దీవి మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వేయి కలశాలలో పుణ్యజలాలతో సంప్రోక్షించి ఆయా కలశాలలో శుద్ధోదకాలు, లవణోదకాలు, కషాదాయకం, సముద్ర జలాలను ఉంచి నలుదిక్కుల్లో ఆయా దేవతలను ఆవాహనం చేసి స్వామివారికి సహస్ర నామార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీమాన్ పొడుగు వెంకటసత్యనారాయణ ప్రసాద్ ఆచార్యులు పాల్గొని పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డీఈకి ఈఈగా ఉద్యోగోన్నతి

అద్దంకి: అద్దంకి హౌసింగ్ డీఈగా పనిచేస్తున్న దాశరథి శర్మకు ఈఈగా ఉద్యోగోన్నతి లభించింది. ఆయన అద్దంకి హౌసింగ్ డీఈగా పనిచేస్తూ చీరాల ఇన్‌చార్జి ఈఈగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈఈగా ఉద్యోగోన్నతి పొందిన దాశరథి శర్మను హౌసింగ్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు.

రీ సర్వేతో వివాదాలకు చెక్

- శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి: రీ సర్వేతో భూ వివాదాలకు చాలా వరకు చెక్ పెట్టవచ్చని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. ఆయన గురువారం మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న శాశ్వత భూ హక్కు, భూ సురక్షపత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో భూములను రెవెన్యూల వారీగా రీసర్వే చేయించి సెటిల్ చేసి భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తుందని చెప్పారు. దీంతో ఎంతో కాలంగా ఉన్న వివాదాలు సమసిపోతున్నాయని చెప్పారు. ఎక్కడో కొద్దిగాప్పో మినహా ఈ కార్యక్రమం వల్ల మరలా వంద సంవత్సరాల వరకు భూ తగాదాలకు చెక్‌పెట్టవచ్చన్నారు. కార్యక్రమంలో మండల కన్వినర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, బాపట్ల జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, ఎంపీటీసీలు, సర్పంచ్, అధికారులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.



పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్సార్ సీపీదే

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

పర్చూరు (చినగంజాం): రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అవినీతి రహిత పాలన అందిస్తోందని, ఎన్నికల మేనిఫెస్టోని పవిత్రంగా భావించే జగన్ అన్ని హామీలను నెరవేర్చారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మండలంలోని దేవరపల్లిలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కారక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి అందరికి వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిన వారికి పత్రాలను అందించారు. ఆన్‌లైన్‌లో మేనిఫెస్టోని మాయం చేసిన ఘనత ప్రతిపక్షానికి దక్కిందని ఎద్దేవా చేశారు. అభివృద్ధిని పక్కన పడేసి డబ్బులన్నీ సంక్షేమానికి ఇస్తున్నారని ప్రతిపక్షాలు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాయకులు, జేసీఎస్ కన్వీనర్‌లు, వలంటీర్‌లు, గృహసారథులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పీ లాజర్, ఉప సర్పంచ్ తోకల కృష్ణమోహన్, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, నాయకులు జూపూడి రోశయ్య, దండా చౌదరి, గోరంట్ల శివకుమారి, గుజ్జర్లపూడి చిన్న, ప్రత్తిపాటి రవీంద్ర, కాపు వెంకటేశ్వర్లు, ఎం రాఘవయ్య, మల్లా శ్రీనివాసరావు, కూరాకుల ఇస్సాక్, ఆకుల హేమంత్, జంగా అనిల్, గాదె సురేష్ తదితరులు పాల్గొన్నారు.



గడప గడపలో కార్యక్రమంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

మహా చండీదేవి అవతారంలో అమ్మవారు

సాక్షినెట్ వర్క్: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు గురువారం ఐదోరోజు మహ చండీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు ఆలయాల్లో భక్తులు అమ్మవారిని అలంకరించారు.



అద్దంకిలోని వేయిస్తంభాల దేవస్థానంలో అన్నపూర్ణ దేవిగా..



చీరాల సంతబజారులో పసుపు కొమ్ముల అలంకరణలో అమ్మవారు



చెన్నుపల్లిలో పార్వతీదేవి అలంకరణలో అమ్మవారు



రావినూతల కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో అన్నపూర్ణాదేవిగా..



మార్టూరులో మహాచండీ దేవి అలంకరణలో అమ్మవారు

ఇంటింటా సంక్షేమ ఫలాలు



సంక్షేమ పథకాలు వివరిస్తున్న కృష్ణచైతన్య

పంగులూరు: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం మండలంలోని కొండమంజులూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొప్పరపు ప్రభాకర్, ఉపసర్పంచ్ చింతల రాఘవరావు, ఎంపీటీసీ సందిపోగు సుప్రియ రాంబాబు, మండల అధ్యక్షుడు రాయని వెంకట సుబ్బారావు, మండల కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి, సొసైటి అధ్యక్షుడు వెంకన్నబాబు, జిల్లా నాయకుడు జంపని రవి, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, నాయకులు రాజా, కరణం ఆంజనేయులు, వేణు, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పథకాలే జగనన్నను మళ్లీ సీఎం చేస్తాయి..

- నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం

చీరాల: గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్రానికి పెద్దన్నగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గురువారం పట్టణంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో చీరాల మండలంలోని పార్టీ ముఖ్య నాయకులతో 'ఏపీకి వైఎస్ జగనే మళ్లీ ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. సీఎం జగన్ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో తీసుకువచ్చి దళారుల బెడద లేకుండా ఇంటి వద్దకే పారదర్శకమైన పాలన అందిస్తున్నారన్నారు. రైస్ కార్డులు, పింఛన్లు కావాలంటే గత ప్రభుత్వ హయాంలో చెప్పులరిగేలా తిరిగినా దక్కేవికాదన్నారు. అయితే ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఏ పథకం కావాలని దరఖాస్తు చేసుకున్న గంటల వ్యవధిలోనే అన్నీ అందుతున్నాయన్నారు. కార్యక్రమానికి హాజరైన జేసీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ కందుల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన జగనన్న సురక్ష పథకంలో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో చీరాల మండలం మొదటి, ద్వితీయ, నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుని ముందంజలో నిలవడం గర్వకారణమన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. అనంతరం నూతనంగా చీరాల రూరల్, వేటపాలెం మండలాలకు పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన ఆసాది అంకాళరెడ్డి, బి.సుబ్బారావులను ఘనంగా సత్కరించి పార్టీని బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ బి.సాంబశివరావు, ఆర్‌బీకే ఛైర్మన్ రమణారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ కేశువులు, పార్టీ నాయకులు బి.శివపార్వతి, బి.శ్రీనివాసరావు, ఎరిపిల్లి రమణ, అక్కల శ్రీనివాసరెడ్డి, బి.శివప్రసాద్‌రెడ్డి, లీలాధర్, సువార్త, బి.మురళీ, సువార్త, మస్తాన్, వెంకటేశ్వరమ్మ, బాలకోటిరెడ్డి అధికసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్